# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






# ‘మహాయుతి’ సునామీ!

## మహారాష్ట్రను కమ్మేసిన కూటమి

- అప్రతిహత విజయంతో ఆనందం
- శుభాకాంక్షలు చెప్పిన సీఎం చంద్రబాబు
- అమిత్, షిండే, ఫడ్నవీస్‌కు నేరుగా ఫోన్‌లు
- ఏపీ తరహా విజయమంటూ బయట చర్చ
- అసెంబ్లీ ఎన్నికలలో



2

## ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## ఎనిమిది మంది దుర్మరణం



2

## వైసీపీ భూకబ్జాలు, ఘాతుకాలపై ఫిర్యాదులు



5



## కేంద్ర పథకాల్లో అనకాపల్లిని ఆదర్శంగా నిలపాలి

5

## బీసీలం.. ఐక్యంగా ఉందాం



12



## ఏలూరు జిల్లాలో వైసీపీకి షాక్!



2



ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




సామాజిక న్యాయం

## బీసీల బంధువు మన చంద్రన్న

1. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు 20% నుండి 34%నికి పెంచారు.
2. 2014-19 మధ్య బీసీ సబ్‌ప్లాన్ ద్వారా రూ.36,475 కోట్లు ఖర్చు చేశారు.
3. 4.20 లక్షల మందికి 'ఆదరణ' పరికరాలు అందజే!శారు
4. బీసీ కార్పొరేషన్ల ద్వారా రూ.3,700 కోట్లు ఖర్చు చేశారు.
5. 13 బీసీ భవనాలు, 1187 కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణాలు చేశారు.
6. 16 యూనివర్సిటీల్లో 9 మంది బీసీల్ని వీసీలుగా నియమించారు.
7. అమరావతిలో 10 ఎకరాల్లో జ్యోతిరావుపూలే స్మృతివనం
8. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు
9. బీసీ జనగణన, చట్టసభల్లో 33% రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.



చైతన్యరథం

# మానవసేవే మాధవసేవ

**శ్రీసత్యసాయి సంస్థల సేవలు ఆదర్శనీయం**

**రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసలు**







పుట్టపర్తి (చైతన్యరథం): మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో శ్రీసత్యసాయి సేవాసంస్థ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శనివారం పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలోని కుశ్వంత్ హాలులో జరిగిన శ్రీసత్య సాయి బాబా 99 జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా గవర్నర్ పాల్గొన్నారు. అంతకుముందు శ్రీసత్యసాయి సమాధిని రాష్ట్ర గవర్నర్ సందర్శించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, ఎస్. సవిత, ట్రస్ట్ అధికారి రత్నాకర్, హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కె పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, స్థానిక ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఆదర్శం

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిల స్తాయన్నారు. మానవసేవే మాధవ సేవ అని బోధించిన సత్యసాయి సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. మన దేశం బహుళ విశ్వాసాలతో కూడిన గొప్ప సాం స్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. మానవాళిని సన్మా ర్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు, సాధువులు మనకు ఆదర్శంగా ఉన్నారు. మన కాలంలో, భగవాన్ శ్రీసత్యసాయి బాబా సుసంపన్నమైన భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలో చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని గవర్నర్ కొనియాడారు.

## చెట్ల పెంపకం అభినందనీయం

శ్రీసత్యసాయి ప్రేమతరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయినట్లు నిర్వాహకులు తెలియజేసారు. ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పు. బాధ్యతాయుతమైన సంస్థగా, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో "శ్రీ సత్యసాయి ప్రేమ తరు" పేరుతో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయి భక్తులందరూ కోటికి పైగా చెట్లను నాటడానికి, పెంచడానికి కట్టుబడి ఉన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో ఈ కార్య క్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని గవర్నర్ అన్నారు.

## వివిధ రంగాల్లో సేవలు

సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్‌ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం తీసుకోవడం అభినందనీయం. రాష్ట్ర వ్యాప్తంగా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటి సరఫరా, ఇతర ఉచిత సేవా కార్యక్రమాలు గొప్ప ప్రభావాన్ని చూపుతున్నాయి. భగవాన్ శ్రీసత్యసాయి బాబా దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని దీర్ఘకాలిక కరువు పీడిత ప్రాంతాలలో కూడా ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందేలా చూశారు. సంస్థ ఆధ్వర్యంలో 1600 గ్రామాలకు సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నారు. ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 ఇళ్లను కూడా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్మించింది. ఇవే కాకుండా విపత్తుల సమయాల్లో పలు సహాయక చర్యలను కూడా చేపట్టింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రారంభించిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు అభినందనలు. శ్రీ సత్యసాయి బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించి, స్థానికంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించటం హర్షణీయం. "శ్రీ సత్యసాయి జిల్లా" పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు చేయటం ఆయన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు. వచ్చే ఏడాది నవంబర్ వరకు జరిగే భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు విజయవంతం కావాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు.

అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ మాట్లాడుతూ 1990 చివరిలో శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. శ్రీసత్యసాయి సేవా సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి నాగానంద్, నిమిష్ పాండ్యా, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# రేపటి నుంచి ప్రజావేదికలో అర్జీల స్వీకరణ

## పాల్గొనే మంత్రులు, నాయకుల షెడ్యూల్ విడుదల

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నుంచి ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనే మంత్రులు, నాయకులకు సంబంధించిన షెడ్యూల్‌ను పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు విడుదల చేశారు. 25న సోమవారం ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్బ హ్మణ్యం, మాజీ మంత్రి పీతల సుజాత అర్జీలు స్వీకరిస్తారు. 26న పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ నెట్టెం రఘురాం, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ జి.వి.రెడ్డి, ఏపీ కొప్పుల వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్, 27న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, 28న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర భవన, ఇతర భవన నిర్మాణ కార్మికుల సలహా కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు, 29న మంత్రి గుమ్మడి సంధ్యారాణి, చీఫ్ విప్, ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, 30న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు యాదవ్, మం త్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సుజయ్‌కృష్ణ రంగారావు అర్జీలు స్వీకరిం చనున్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# కేంద్ర పథకాల్లో అనకాపల్లిని ఆదర్శంగా నిలపాలి

- ప్రజలు వినియోగించుకునేలా ప్రచారం చేయాలి
- ప్రతిపాదనలు పంపిస్తే నిధుల మంజూరుకు చర్యలు
- అధికారులకు అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేష్ సూచన
- ఆన్‌లైన్ దరఖాస్తుల వల్లే ప్రజలకు ఇబ్బందులు...
- అధికారులను నియమించాలన్న స్పీకర్ అయ్యన్న
- జిల్లాలో అభివృద్ధి పనులపై సమావేశంలో సూచనలు



అనకాపల్లి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసి జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేష్ ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం 58 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, వాటి వివరాలు ప్రజలకు తెలిసేలా, వినియోగించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. అనకాపల్లి జిల్లా డెవలప్‌మెంట్ కో ఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశా) సమీక్షా సమావేశం సి.ఎం.రమేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షులు హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా, గ్రామీణాభివృద్ధి, హౌసింగ్, ఆరోగ్య, స్కిల్ డెవలప్‌మెంట్, లీడ్ బ్యాంకు, విద్య, జాతీయ రహదారులు తదితర శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎం. రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 38 శాఖల ద్వారా 58 సంక్షేమ పథకాలను అమ లు చేస్తున్నదని తెలిపారు. పథకాలు పూర్తిగా అమలు చేసి ఎక్కువమంది లబ్ధిదారులకు అందించి అనకాపల్లి జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలపాలని అధికారులకు సూచించారు. పారిశ్రామికంగా అనకాపల్లి జిల్లా ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. పథకాలు అమలు, నిధులకు ప్రతిపాదనలు అందజేస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

### ప్రతి గ్రామంలో రోడ్లకు ప్రతిపాదనలు పంపాలి

సమావేశంలో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. రోడ్డు సదుపాయం లేని ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలి. 20 ఏళ్ల క్రితం వేసిన సిమెంటు రోడ్లు పాడయ్యాయి.. వాటి స్థానంలో కొత్త రోడ్లు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలి. అందుకు మండలం నుంచి ప్రతి గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు పార్లమెంటు సభ్యులకు అందజేయాలి. నాన్ షెడ్యూలు ఏరియాలోని గిరిజనులకు కూడా షెడ్యూలు ఏరియాలో వారికి అందజేసే పథకాలు, ప్రయోజనాలు కల్పించేలా చర్యలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

### అర్హులకు గృహాలు మంజూరు చేయాలి

అన్ని గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టాలి. ప్రతి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి. స్కిల్ డెవలప్‌మెంట్‌కు అందిస్తున్న శిక్షణ వివరాలు శాసనసభ్యులకు తెలియజేయాలి. ప్రతి నియోజకవర్గం నుంచి 200 మందికి శిక్షణ ఇవ్వాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన గృహాలు, హౌసింగ్ కాలనీలలో విచారణ చేపట్టి అనర్హులను తొలగించి అర్హులకు మంజూరు చేసే అంశంపై చర్చించారు. ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రచారం, ప్రతిఒక్కరికీ ఆరోగ్య కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అనకాపల్లిలో మార్చి నాటికి డయాలసిస్ సెంటర్

అనకాపల్లిలో మార్చి నాటికి డయాలసిస్ సెంటరు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తులు గల గ్రామాలలో అందుకుగల కారణాలను తెలుసుకోవాలని ఆదేశించారు. నీటి పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ప్రతి గ్రామంలో మంచినీటి శుద్ధి పథకం ఏర్పాటుకు ఈ సందర్భంగా ఎంపీ సి.ఎం.రమేష్ హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర, ఎన్ఎస్ఎం పథకాల ద్వారా వ్యాపారాలు చేసుకునేందుకు యూనిట్ల ఏర్పాటుకు లక్షమంది లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో యూనిట్ల ఏర్పాటుకు లీడ్ బ్యాంకు ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

### కొత్త స్కూల్ భవనాలు నిర్మించాలి

జిల్లాలో పాడైన 182 స్కూలు భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలి. స్కూలు భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. అనకాపల్లి-అగనం పూడి రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయాలని, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి డీపీఆర్‌లు సమర్పించాలని సూచించారు. అవసరం ఉన్న ప్రతి దివ్యాంగునికి ఉపకరణాలు అం దించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దివ్యాంగ లబ్ధిదారుల ఎంపిక, ఉపకరణాల పంపిణీపై పరిమితి లేదన్నారు. దొంగ సర్టిఫికెట్లపై దివ్యాంగుల పెన్షన్ తీసుకుంటున్న వారిపై, సర్టిఫికెట్లు మంజూరు చేసిన డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కేంద్ర పథకాల అమలుకు అధికారులను నియమించాలి

ముఖ్యఅతిథిగా హాజరైన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల వివరాలు తెలియక, ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక ప్రజలు లబ్ధి పొందలేక పోతున్నారన్నారు. పథకాలను ప్రచారం చేయడంలో అధికారులు విఫల మయ్యారని, అధికారులు తమ శాఖల పరిధిలో అమలవు తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం కల్పించాలని తెలిపారు. చాలా పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోమంటు న్నారు.. దానిపై ప్రజలకు అవగాహన ఉండటం లేదని, అందువల్ల ప్రతి మండలానికి పథకాల అమలుకు ఒక అధికారిని నియమించాలని సూచించారు. మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, మౌలిక సదుపాయాల అభి వృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ భూకబ్జాలు, ఘాతుకాలపై ఫిర్యాదులు

- భూఆక్రమణకు యత్నించి అన్నను చంపారు
- తప్పుడు డాక్యుమెంట్లతో పొలం కాజేసేందుకు కుట్ర
- రెవెన్యూ, పోలీసు అధికారులు తొత్తులుగా మారారు
- పేదల ఇళ్లకు భూమి తీసుకుని పరిహారం ఎగేశారు
- ప్రజావినతుల కార్యక్రమానికి తరలివచ్చిన బాధితులు
- అర్జీలు స్వీకరించిన కొమ్మాలపాటి, బత్తుల తాతయ్యబాబు





మంగళగిరి(చైతన్యరథం): తాము కొనుగోలు చేసిన భూమిని అన్యాయంగా ఆక్రమించుకునేందుకు యత్నించడమే కాకుండా మారణాయుధాలతో దాడికి వచ్చారు... నిందితులపై అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదు... దాంతో తన అన్నను దారుణంగా చంపారు. తన అన్న మృతికి కారకులైన దుర్మార్గులను కఠినంగా శిక్షించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించి భూ సమస్యను పరిష్కరించాలని కడప జిల్లా పెండ్లిమర్రి మండలం యదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం వెంకటేష్ వేడుకున్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసి గోడు వెళ్ల బోసు కున్నాడు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, ఏపీ హౌసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబులు అర్జీలు స్వీకరించి అధికారులతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా చూస్తామని బాధితుడికి హామీ ఇచ్చారు.

- రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు ఇప్పటికీ వైసీపీ నేతలకు తొత్తులుగానే పనిచేస్తున్నారని.. తమ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా తమను ఇబ్బంది పెడుతూ దాడులకు తెగబడిన వైసీపీ నేతల అక్రమాలకు సహకరిస్తున్నారని విశాఖపట్నం జిల్లా నక్కవానిపాలెంకు చెందిన ధర్మాల ఆదిలక్ష్మి ఫిర్యాదు చేసింది. వారిపై విచారణ చేపట్టి తమ భూమి తమకు దక్కేలా చూడాలని కోరింది.

- కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కై తమ పొలానికి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి భూమిని కొట్టేసేందుకు కుట్ర చేస్తున్నారని బాపట్లజిల్లా చుండూరు మండలానికి చెందిన మారసాని సాంబయ్య ఆవేదన వ్యక్తంచేశాడు. తనకు న్యాయం చేయాలని గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు.

- గత ప్రభుత్వం తమ పొలంలోని మామిడి చెట్లను నరికి పేదలకు ఇళ్ల కోసం అంటూ తమ భూమిని తీసుకుని ఎటువంటి పరిహారం ఇవ్వకుండా దగాచేశారని ఎన్టీఆర్ జిల్లా నున్న గ్రామానికి చెందిన ఈడే పద్మావతి ఆవేదన వ్యక్తం చేసింది. భూమిలో నిర్మా ణాలు చేపట్టారని., తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని మొరపెట్టుకుంది.

- విశాఖ-చెన్నై కారిడార్‌కు భూసేకరణలో భాగంగా తనఇంటిని పూర్తిగా కోల్పోవాల్సి వస్తోందని, తన ఇంటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని విశాఖ జిల్లా నక్కపల్లి మండలం మూలపర్రు గ్రామానికి చెందిన గంపా అమ్మాజీ వేడుకుంది.

-తమ ఇంటి తగాదాల్లో పాస్టర్ జోసఫ్ రాజ్‌ప్రసాద్ కలుగచేసుకుని ఆయన, ఆయన భార్య తమవద్ద నుంచి దాదాపు రూ. 25 లక్షల విలువైన బంగారం తీసుకుని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గోరింట గ్రామానికి చెందిన రామిశెట్టి లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని బంగారం ఇప్పించాలని వేడుకున్నారు.

- 2014-19 టీడీపీ ప్రభుత్వంలో తమ గ్రామం నుంచి మన్నె సుల్తాన్‌పాలెం గ్రామానికి మధ్య రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరుకాగా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని పల్నాడుజిల్లా బెల్లంకొండ మండలం వెంకటాయపాలెంకు చెందిన పలు వురు గ్రామస్తులు తెలిపారు. గుంతల రోడ్డులో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని..దయచేసి రోడ్డు నిర్మాణం చేపట్టి సమస్యనుపరిష్కరించాలని కోరారు.



# భూ భక్షకుల భరతం పట్టేందుకు ప్రభుత్వం చర్యలు

మంగళగిరి(చైతన్యరథం): పేదల ఆస్తులు, భూములను రక్షించేందుకు, భూ భక్షకుల భరతం పట్టేందుకు కూటమి ప్రభుత్వం భూ దురాక్రమణ నిరోధక చట్టం 2024 తెచ్చిందని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో భూ కబ్జాలకు అంతేలేదని, వైసీపీ నాయకులు, అధికారులు కుమ్మక్కై యథేచ్ఛగా భూ దోపిడీకి తెరలేపారని ధ్వజమెత్తారు. రికార్డులను రాత్రికి రాత్రే మార్చి ప్రజల భూములను కొట్టేశారని మండిపడ్డారు. నేడు భూములకు రక్షణ కల్పిం చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకునేలా భూ దురాక్రమణ నిరోధక చట్టం 2024 తెచ్చిందని వివరించారు. రాష్ట్ర ప్రజలు ఈ బిల్లును స్వాగతిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ శాఖలో కొంతమంది అధికారులు భూ రికార్డులను తారుమారు చేస్తున్నారు..వారి తీరు మారకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

- భూ దురాక్రమణ నిరోధక చట్టం బిల్లుకు ఆమోదం
- కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్ల జైలు, భారీ జరిమానా
- సహకరించిన అధికారుల ఆస్తుల సీజ్, ఏడేళ్ల జైలుశిక్ష
- ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అక్రమాలకు అంతే లేదు
- నాయకులు, అధికారులు కుమ్మక్కై భూములు కొట్టేశారు
- వాటిని విడిపించి పేదలకు, బాధితులకు న్యాయం చేస్తాం
- బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య



### బొత్స, కేతిరెడ్డి, ఉషశ్రీ చరణ్... భూ రాబందులు

గతంలో వోక్స్ వ్యాగన్ ఊసెత్తితే అధునాతనంగా వచ్చిన కొత్త కారు గుర్తుకు వచ్చేది.. కానీ అక్కడ మనకు కనిపించేది బొత్స రాజకీయ కుట్ల చరిత్ర అన్నారు. ఉత్తరాంధ్రలో రెండు వేల ఎకరాలకు పైగా బొత్స కుటుంబం భూములను కొట్టేశారు.. ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో కేతిరెడ్డి సోషల్ మీడియాలో ఫోజులు కొట్టి వెనుక చెరువులను మింగేశాడు..రూ.30 కోట్ల విలువైన 160 ఎకరాల భూములను కొట్టేసి మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తన భర్త పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంది.. ఇలా లెక్కలేనంత మంది భూ రాబందులు ఉన్నారు. కూటమి ప్రభుత్వం వారి భరతం పట్టేం దుకే భూ దురాక్రమణ నిరోధక బిల్లు తీసుకు వచ్చిందని తెలిపారు. కోర్టుల్లో ఉన్న కేసులన్నీ కూడా వైసీపీ నేతల కబ్జాలపైనే ఉన్నాయన్నారు. అందుకే పేదల ఆస్తులకు కూటమి రక్షణ కల్పించేందుకు బలమైన చట్టం తీసుకువచ్చిందని వివరించారు.

### ఇక కబ్జాకు పాల్పడితే జైలు ఊచలే...

భూదురాక్రమణ నిరోధక చట్టం కింద కబ్జాలకు పాల్పడితే 10 నుంచి 14 సంవ త్సరాల జైలుశిక్షతో పాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఉద్దేశపూర్వ కంగా తప్పు చేసిన, కబ్జాదారులకు సహకరించిన అధికారులపై కూడా కఠిన చర్యలతో పాటు వారి ఆస్తులను కూడా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుం దని వివరించారు. సంవత్సరం నుంచి ఏడేళ్ల వరకు జైలుశిక్ష పడేలా కొత్త చట్టం తీసు కొచ్చింది.

పేదల భూములను రక్షించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నడుం కట్టారు.. కబ్జా భూములను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. పేదలకు సెంటు భూములంటూ లక్షలాది ఎకరాలను వైసీపీ నాయకులు కబ్జా చేశారు..ఖాళీగా భూమి కనిస్తే ఆక్రమించుకున్నారు..ఇలాంటి జగన్ రెడ్డిని, ఆ పార్టీ ఎమ్మెల్యేలను తరిమి తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని రాంగ్ రూట్‌లో తీసుకెళ్లేందుకు జగన్‌రెడ్డి ఇంకా సిగ్గులేకుండా అబద్దాలు చెబుతు న్నా దని..ప్రజలు ఒక కంట కనిపెట్టాలని తెలిపారు.

## కాజ గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

**నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**



మంగళగిరి (చైతన్యరథం): కుక్కల ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంత్రి నారా లోకేష్ యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. నగర పరిధిలోని కాజ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి కుక్కల నియంత్రణ సెంటర్ని కమిషనర్ అలీమ్ బాషా, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్యతో కలిసి ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వీధి కుక్కల బెడదపై నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే యానిమల్ బర్త్ కంట్రోల్ సెంట ర్‌ను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో ఇక నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద ఉండదన్నారు. ఎస్ఎన్ఈహెచ్ ద్వారా రూ 30 లక్షల రూపాయలతో యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్ను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 6750 వీధి కుక్కలు ఉన్నట్లు అంచనా వేయగా వాటిని పట్టుకొని సెంటర్‌కు తరలించి ఆపరేషన్లు చేసిన తర్వాత తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెడటం జరుగుతుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రజల ఆంక్షల మేరకు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతోనే నియోజకవర్గంలోని అన్ని రోడ్లకు మోక్షం కలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కానీ, ఆళ్ల రామకృష్ణారెడ్డి కానీ ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరో పించారు. ఎంటీఎంసీ కమిషనర్ షేక్ ఆలీమ్ బాషా మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటి సంతతి ని ఆపేందుకే మంత్రి నారా లోకేష్ ఆదే శాలతో బర్త్‌కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకోసం ఇద్దరు వెటర్నరి డాక్టర్లను, కుక్కలను పట్టడానికి 10 మంది వ్యక్తులను నియమించినట్లు చెప్పారు. బర్త్ సెంటర్‌లో 108 కుక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయగా, ప్రతి రోజు 27 కుక్కలకు ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. కుక్కలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని వాటిని డాక్టర్ల సహాయంతో సంరక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లబోతు శ్రీనివాసరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పికట్ల వెంకటాద్రి నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, మండల కమిటీ కార్యదర్శి చింకా కోటేశ్వరరావు, కుక్కమళ్ళ రవి, కుక్కమళ్ళ దానియేలు, కుక్కమళ్ళ స్వామి, భాస్కర్‌రెడ్డి, దానబోయిన రామరాజు, డిఈ, ఏఈ లు నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతే లక్ష్యం

**ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన కావలి గ్రీష్మ**



అమరావతి (చైతన్యరథం): మహిళల ఆర్థిక అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్య మని ఏపీ మహిళాసహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర చైర్పర్సన్ కావలి గ్రీష్మ అన్నారు. మహిళల అభ్యున్నతికి, పిల్లలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. చైర్పర్సన్ బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం ఆమె మొదటిసారిగా మీడియాతో మాట్లాడుతూ... పదవిలో ఉన్నంత కాలం మహిళల అభ్యున్నతి కోసం పనిచేస్తానని, మహిళా ప్రాంగణా లను స్వయం ఉపాధికి అనుకూలంగా మారుస్తానని చెప్పారు. సోషల్ మీడియా లో పోస్టుల వల్ల ఒక మహిళగా ఎంతో ఆవేదన అనుభవించానని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం తనను ఎన్నో ఇబ్బందు లకు గురిచేసిందని..చంద్రబాబు, లోకేశ్ ల అండతో తట్టుకుని నిలబడ్డానన్నారు. వైసీపీ నేతల అసభ్యకర రాతలకు బుద్ధి చెప్పేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. తనకు పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో గ్రీష్మ తల్లి ఉమ్మడి ఆంధ్రప్రదే శ్ రాష్ట్రసభాపతి ప్రతిభాభారతి ఉన్నారు.

## టీడీపీ హయాంలోనే బీసీల అభివృద్ధి

**- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ**

కర్నూలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాల హయాంలోనే బీసీ వర్గాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. కర్నూలులో శనివారం జరిగిన జాతీయ బీసీ శంఖారావం వనభోజన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూకసాని బాలాజీ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి, ఉన్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చెప్పడానికి రాష్ట్రంలో 24 మంది మంత్రులుంటే అందులో అత్యంత ప్రాధాన్యత గల శాఖలను 8 మంది బీసీలకు కేటాయించడమే నిదర్శనం అన్నారు. నాడు ఎన్టీ రామారావు నుంచి నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు బీసీల అభివృద్ధికి చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా బీసీల సంక్షేమం కోసం 39000 కోట్ల రూపాయలు సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. బీసీల రాజకీయ ఎదుగుదలకు చంద్రబాబు చేస్తున్న కృషి ఘనమైనదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు టీడీపీ ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. మరల చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక శాసనసభలో బిల్లు పెట్టి రిజర్వేషన్లు 34 శాతానికి పెంచుతూ చట్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత, కర్నూలు ఎంపీ నాగరాజు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నూకాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 14న విజయవాడలో 'ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం'

**- నేడు తలపెట్టిన కార్యక్రమం వాయిదా**
**- వెల్లడించిన సీనియర్ నేత టీడీ జనార్దన్**

అమరావతి (చైతన్యరథం): 'ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం' కార్యక్రమాన్ని డిసెంబర్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ఎన్టీఆర్ లిటరేచర్, వెబ్‌సైట్ కమిటీ చైర్మన్, టీడీపీ అగ్రనాయకుడు టీడీ జనార్ధన్ తెలిపారు. ఈ నెల 24న విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం' కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేశామని తెలిపారు. డిసెంబర్ 14న విజయవాడలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరవుతారన్నారు. విశిష్ట అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమం తేదీ మార్పును గమనించి సహకరించాలని ప్రజలను జనార్ధన్ కోరారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఎంపీ కలిశెట్టి భరోసా



విజయనగరం (చైతన్యరథం): పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల నియోజకవర్గం, జి.సిగడాం మండలం సంతపురిటి గ్రామంలో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అల్లుకోవడంతో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలోకి ప్రజలు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అధికారులను అప్రమత్తం చేయడమే కాకుండా ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన అప్పల నాయుడు వారికి ధైర్యం చెప్పారు.

పలువురు గ్రామస్తులు తమ సమస్యలను ఎంపీ కలిశెట్టికి వివరించి సాయం చేయాలని కోరారు. అగ్నిప్రమాదం కారణంగా పేద ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. జి.సిగడాం మండల రెవెన్యూ అధికారి శ్రీకాంత్‌తో మాట్లాడిన ఎంపీ కలిశెట్టి... ప్రమాదానికి గల కారణమేమిటో తెలుసుకోవడంతో పాటు... తక్షణమే బాధితులను ఆదుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగం త్వరితగతిన స్పందించి, నష్టాన్ని తగ్గుముఖం పట్టించినందుకు వారిని ఎంపీ అభినందించారు.

## జగన్ బంధువని అంటూ బెదిరింపులు



కొత్తూరు (అనకాపల్లి) : మామిడిపాలెం పంచాయతీ పరిధిలో అక్రమాలకు పాల్పడుతున్న ఎంఎస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచి పూడి పరదేశినాయుడు శుక్రవారం విజిలెన్స్, గనులు, కాలుష్యం, రెవెన్యూ శాఖల అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ మామిడిపాలెం పంచాయతీ పరిధిలోని సర్వే సంఖ్య 120, 121లలో అనుమతులకు మించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి క్రషన్ను విస్తరించారన్నారు. సర్వే సంఖ్య 109లో క్వారీలో అనుమతులకు మించి నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్లు క్వారీలో తవ్వకాలు చేపడుతున్నారన్నారు. కాలుష్య నిబంధనలను పాటించకుండా ప్రజారోగ్యానికి ఇబ్బందికరంగా మారా రన్నారు. కనీస జాగ్రత్తలు తీసు కోకుండా క్వారీలు, క్రషర్లు నిర్వహిస్తున్న కారణంగా గతంలో పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడ్డారన్నారు. తనది పులివెందుల అని, తాను జగన్ బంధువని అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, జగన్‌తో ఉన్న ఫొటోలను చూపించి అధికారులను కూడా బెదిరించేవారన్నారు. జీతాలు అడిగిన డ్రైవర్లు, సిబ్బందిపై కూడా తప్పుడు కేసులు పెట్టించారన్నారు. దీంతో భయపడిన కొందరు అధికారులు గత ఐదేళ్లలో అటు వైపు చూడలేదన్నారు. తాము ఎన్ని పర్యాయాలు ఫిర్యాదు చేసినా ఇంత వరకూ విచారణ కూడా చేయ లేదన్నారు. వీటిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు చేశారు.

## పీఏసీ సభ్యురాలిగా గౌతు శిరీష



శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యురాలిగా ఎమ్మెల్యే గౌతు శిరీషను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కమిటీ సభ్యులను ప్రకటించారు. గౌతు శిరీష మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, ప్రభుత్వానికి వనరులు సమకూర్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. సీఎం చంద్రబాబుకు, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విజయనగరం (చైతన్యరథం): ఆదివారం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు పుట్టినరోజు సందర్భంగా శనివారం విజయనగరంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రక్తదానం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 303 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం పినవేమలి ఏబీసీడీ వృద్ధాశ్రమంలో నిర్వహించిన అన్నదానంలో వృద్ధులకు అదితి గజపతిరాజు స్వయంగా అన్నదానం నిర్వహించారు. రక్తదానం చేసిన వారిని మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ఎమ్మెల్యే అదిత్య గజపతి రాజు అభినందించారు. టీడీపీ నాయకులు పూసపాటి రాజేష్ బాబు, ప్రసాద్ బొడ్డుల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు



విజయనగరం (చైతన్యరథం): ఉపాధి హామీ పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపడ మే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ పథకం కేంద్ర డిప్యూటీ కార్యదర్శి ఆసిస్ గుప్తా తెలిపారు. మండలంలోని కొట్టక్కి, తారాపురం, కాకర్లవలస గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రంలో ఉపాధి హామీ ద్వారా సుమారు రూ.3 వేల కోట్లతో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణంతోపాటు భూగర్భ జలాల అభివృద్ధికి పెద్ద ఎత్తున చెక్‌డ్యాం పనులు కూడా మంజూరు చేశామని తెలిపారు. చెరువుల్లో చెక్‌డ్యాంలు, ఫీడర్ ఛానళ్లు చేపడతామని చెప్పారు. అలాగే తోటల్లో ట్రెంచెస్, పండ్ల తోటల్లో ఫారంపాండ్స్ తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది నేలబావుల తవ్వకానికి కూడా కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 23 వేల గోకుల షెడ్ల నిర్మాణం చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది 26 వెల ఎకరాల్లో ఉద్యాన పంటలు పెంపకం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం స్టేట్ డైరక్టర్ షణ్ముఖ్‌కుమార్, ప్రోగ్రాం అధికారి కిరణ్ పాడి, జిల్లా డుమా పీడీ కళ్యాణచక్రవర్తి, ఏపీడీలు కిరణ్, శ్రీనివాసరావు, ఎంపీడీవో రత్నం, ఏపీవోలు గొలగాని త్రినాథరావు, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఎండాడలో గ్రానైట్ లారీ బీభత్సం... డ్రైవర్ కు స్వల్ప గాయాలు

పీఎంపాలెం (చైతన్యరథం): ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున గ్రానైట్ లారీ బీభత్సం సృష్టించింది. నార్త్‌జోన్ ట్రాఫిక్ సీఐ నల్లి సాయి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మధురవాడ నుంచి నగరం వైపు రెండు పెద్ద గ్రానైట్ దిమ్మెలతో ఓ కంటైనర్ ప్రధాన రహదారిపై వేగంగా వెళ్తుంది. ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ వద్ద వాహనాన్ని అధిగమించబోయి అదుపుతప్పి విభాగానిని దాటుకుని అవతలి వైపు రోడ్డులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో నగరం నుంచి మధురవాడ వైపు బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ముందు భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో కంటైనర్లో ఉన్న రెండు గ్రానైట్ దిమ్మెలు విభాగిని మధ్యలో పడిపోయాయి. ఇరు వాహనాల డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కంటైనర్ పూర్తిగా ధ్వంసం కాగా, లారీ ముందు భాగం దెబ్బతింది. ప్రమాదం కారణంగా రహదారికి రెండు వైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ సీఐ సిబ్బందితో అక్కడికి చేరుకుని క్రేన్ సాయంతో వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫికును క్రమబద్ధీకరించారు. ఘటన జరిగిన సమయంలో వాహనాల రాకపోకలు తక్కువగా ఉండడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.

## విశాఖ మెట్రో డీపీఆర్‌కు కేంద్రం ఆమోదం

**● రాష్ట్రానికి 42 వేల కోట్ల ఉపశమనం**

విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుల పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. తొలిదశ పనులు చేపట్టడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టుల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనలకు కూడా సర్కారు ఆమోదముద్ర వేసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కేంద్రానికి పంపించింది. ఏపీ మెట్రోరైల్ ప్రాజెక్టుల రెండింటిలో ఒకటి రాష్ట్ర విభజన చట్టాన్ని అనుసరించి నూరుశాతం ఖర్చు భరించేలా, రెండోది నూతన మెట్రో పాలసీలో భాగంగా కేంద్రం పొందుపరిచిన కీలకమైన 'క్లాజ్'ను ప్రాతిపదికగా తీసుకుని పూర్తి ఖర్చు భరించేలా ఈ ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. దీనిలోని 13వ సెక్షన్‌లో విజయవాడలో మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం పూర్తి సహకారాన్ని అందిస్తానని పేర్కొంది. దీని ప్రకారం నిధులను నూరుశాతం కేంద్రమే భరించాలి. విజయవాడ, విశాఖ మెట్రోల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేలా ప్రతిపాదనలను రూపొందించారు. దీని ఫలితంగా రెండు మెట్రో ప్రాజెక్టుల పూర్తి ఖర్చు 42,362 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వానికి తగ్గనుంది.

## విశాఖలో బయటపడిన డయేరియా కేసులు



విశాఖపట్నం (చైతన్యరథం): మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-6 పరిధి 67వ వార్డు సాయినగర్‌లో తాగునీరు కలుషితమై కొంతమంది అస్వస్థతకు గురవగా, ముగ్గురికి డయేరియా సోకి ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉంది. చికిత్స పొందుతున్న వారిని శుక్రవారం జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పరామర్శించారు. నీటిశుద్ధి, సరఫరాలో నిర్లక్ష్యం వహించిన వార్డు కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు వేయడంతో పాటు, కార్యనిర్వాహక ఇంజినీరు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కమిషనర్ సంపత్కుమార్ తెలిపారు. ఆసుపత్రిలో చేరిన వారిలో రమేష్ డిశ్చార్జి కాగా... పి.పద్మావతి, బి.త్రివేణి చికిత్స పొందుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పైపులైన్లకు మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## అక్రమాలను సహించేది లేదు

విశాఖపట్నం (చైతన్యరథం): పరిశ్రమల తనిఖీల్లో కీలక అధికారి విశాఖపట్నం సర్కిల్-2లో ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న పి.చిన్నారావుపై సస్పెన్షన్ వేటు పడింది. పరిశ్రమల యజమానులు, ఇతర విభాగాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి సస్పెండ్కు ఆదేశించినట్లు కర్మాగారాలు, కార్మిక బీమా వైద్యసేవల మంత్రి వాసంశెట్టి సుభాష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది జులైలో ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలపై ఉమ్మడి విశాఖ జిల్లా ఫ్యాక్టరీ యాజమాన్యాలతో సమావేశమైనప్పుడు చిన్నారావుపై అనేక ఫిర్యాదుల వచ్చినట్లు పేర్కొన్నారు. తన శాఖలో అక్రమాలను సహించేది లేదన్నారు. ఇంకా కొంతమంది అధికారులు ఫ్యాక్టరీల యజమానులను ఇబ్బందులకు గురిచేయడం, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఫిర్యాదులున్నాయని వాటిని పరిశీలించి ఆరోపణలు ఎదుర్కొనేవారిని బదిలీ చేయడానికి ముఖ్యమంత్రికి దస్త్రం పంపించినట్లు తెలిపారు. దీంతో త్వరలో మరికొందరిపై చర్యలు ఉంటాయని తెలుస్తోంది.



# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి : బత్తుల



రాజానగరం (చైతన్యరథం): నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేష్‌కు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా లోకేష్‌ను కలిసిన వివరాలను ఎమ్మెల్యే మీడియాకు తెలిపారు. గతంలో 16 సమస్యలపై అర్జీలు ఇచ్చామని వాటిని పరిష్కరించే దిశగా మంత్రితో సమావేశమయ్యామన్నారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లో డిగ్రీ కళాశాలలు, గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడులో ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయడమే కాకుండా ఇప్పటికే ఉన్న ప్లస్ టు పాఠశాలలను బాల, బాలికలు చదువుకునే అవకాశం కల్పించాలని కోరామన్నారు. నన్నయ్య విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని, నియోజకవర్గంలో నాడు-నేడు అసంపూర్ణ పనులతో విద్యార్థులు పడే అవస్థలను వివరించామన్నారు. ఉన్నత చదువులు పూర్తిచేసిన వారంతా హైదరాబాదు, బెంగుళూరు నగరాలకు వెళ్లిపోతున్నారని వారికి నియోజకవర్గంలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా మధురపూడి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్టీపీ) ఏర్పాటు చేసేందుకు ఉన్న వనరులు మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

# సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పశ్చిమ నేతలు



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పదవుల్లో పశ్చిమకు ప్రాధాన్యం కొనసాగుతోంది. తాజాగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు, సభ్యుడిగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఎన్నికయ్యారు. వివాదరహితులుగా పేరున్న వీరిద్దరిని ఈ పదవులకు ఎంపికచేశారు. రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో వీరు విజయం సాధించారు. భీమవరం నుంచి అంజిబాబు మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్ని కయ్యారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా పశ్చిమకు పదవి రావడం ఇదే తొలిసారి. కూటమి ప్రభుత్వంలో కీలక పదవులు పశ్చిమకు వరిస్తున్నాయి. మంత్రి పదవి, డిప్యూటీ స్పీకర్, రెండు ప్రభుత్వ విప్‌లు, నాలుగు కార్పొ రేషన్ పదవులు జిల్లాకు దక్కాయి. ఇక పశ్చిమ గోదావరి జిల్లాలో వున్న ముగ్గురు జనసేన ఎమ్మెల్యేలకు పదవులు దక్కాయి. తాడేపల్లిగూడెం, నర్సాపురం ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్ ప్రభుత్వ విప్‌లుగా నియమి తులయ్యారు. తాజాగా అంజిబాబుకు మరో కీలక పదవి అయిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవి వరించింది. ఇలా కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీలో కీలక పదవులు జిల్లాకు దక్కాయి. అత్యధిక పదవులు వరించిన జిల్లాగా పశ్చిమ గుర్తింపుపొందింది. రాష్ట్ర ప్రభుత్వంలో అత్యంత కీలకమైన ఆదాయ వ్యయాలను సరిచేసే కమిటీలో సభ్యులు కావడానికి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్, ఐటీ మంత్రి లోకేష్‌కు రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు అందుబాటులోకి ఇసుక

- ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): పేదలకు అందుబాటులో ఇసుకను తీసుకువస్తున్నామని అదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ మండపంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడ్జెట్‌లో విద్యకు, వైద్యానికి పెద్ద పీట వేశారని,ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధ)చట్టం 2024 తీకురావడం ద్వారా భూముల రక్షణకు పటిష్టత ఏర్పడుతుందని తెలిపారు.శాసన సభలో ఆర్థిక కమిటీలు వేసుకోవడం జరిగిందని,కర్నూలులో హైకోర్టు బెంచ్ తీర్మానం చేశామని చెప్పారు.అందమైన ఆంధ్రపదేశ్ లక్ష్యంగా టూరిజం పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని 2024 - 29 టూరిజం పాలసీ ప్రవేశపెట్టిందన్నారు.కేరళ తరహాలో కోనసీమలో టూరిజం అభివృద్ధి చేస్తామని,పీ పీ పీ మోడల్లో 25 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని,పర్యాటకం ద్వారా 20% ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు.పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా కల్పించారని,ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం రంగం అభివృద్ధి చెందుతుందని కోనసీమను ఎకో,టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండాగా పనిచేస్తా....

కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా పని చేస్తా.... కోనసీమకు సాగునీరు, తాగునీరు అందించే లొల్ల లాకులు ఆధునీకరణ చేపట్టాలని రూ. 77 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని, .

కొత్తపేట నియోజకవర్గాన్ని టూరిజం అభివృద్ధిలో భాగం చేయాలని కోరడం జరిగిందన్నారు.

గోదావరి వరదల నుండి రక్షణ కోసం లంక గ్రామాల్లో గ్రోయన్స్ నిర్మించాలని అసెంబ్లీలో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది.

నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్లు అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలను ప్రభుత్వానికి అందించి ఆ దిశగా నిధులను కేటాయించేలా ఒత్తిడి చేయడం జరుగుతుంది. వైద్య ఖర్చులు ముఖ్యంగా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ద్వారా సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

### పేదల ఆప్తుడు ముఖ్యమంత్రి

పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వారా చంద్రబాబునాయుదు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు.వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ మండపంలో చెక్కులను అందజేశారు. మొత్తం 22 లక్షల 35 వేల 296 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.పేదలను ఆదుకోవడంలో గాని,అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు ముందుంటారని సత్యానందరావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ,ముత్యాల బాబ్జి, చింతం కృష్ణ మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, వక్కపట్ల లక్ష్మణరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

- 16 మందికి రూ.14,97,943 మేర అందజేసిన వేగుళ్ల



మండపేట (చైతన్యరథం): ఇటీవలి హాస్పటల్స్ నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 16 మందికి రూ.14,97,943/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా సదరు చెక్కులను శనివారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు చేతులమీదిగా బాధిత కుటుంబాలకు అందజేశారు. వడ్లమూరు గ్రామానికి చెందిన కొలమూరి వరప్రసాదరావుకు రూ.76,964/-లు, కాలేరు గ్రామానికి చెందిన కోరా మహాలక్ష్మికి రూ.35,000/-లు, పాలతోడు గ్రామానికి చెందిన ముత్యాల పుల్లయ్య చౌదరికి రూ.1,21,329/- లు, ఏడిద గ్రామానికి చెందిన మేక మేఘ శ్యామ్‌కు రూ.1,00,280/-లు, జెడ్. మేడపాడు గ్రామానికి చెందిన గిడుతూరి వెంకటరమణకు రూ.45,900/-లు, వద్ది హేమలతకు రూ.2,63,300/-లు, తాపేశ్వరం గ్రామానికి చెందిన వల్లూరి వెంకట్రావుకు రూ.1,45,000/-లు, వెంటూరు గ్రామానికి చెందినరెడ్డి సూర్యకుమారికి రూ.35,028/లు, మాచవరం గ్రామానికి చెందిన చల్లా సత్యనారాయణకు రూ.1,24,529/-లు, వెల్లూరు గ్రామానికి చెందిన మార్ని మహాలక్ష్మికి రూ.75,000/-లు, చిలుకూరి మనోహర్‌కు రూ.1,84,716/-లు, పసలపూడి గ్రామాకి చెందిన మేడిశెట్టి వెంకటలక్ష్మికి రూ.78,213/-లు, వెదురుపాక గ్రామానికి చెందిన కటారి పద్మావతి కి రూ. 95,300/-లు, మండపేట పట్టణానికి చెందిన రిమ్మలపూడి లక్ష్మికి రూ.31,843/-లు, మేడింటి కమల కుమారికి రూ.25,541/-లు, కొడవటి వినీలకు రూ. 60,000/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా వారంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గది సత్యవతి రాంబాబు, మల్లిపూడి గణేష్, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, రిమ్మలపూడి వేణుగోపాలదొర, వల్లూరి వీరబాబు, పసల విధ్యాదర్, చోడే పెదకాపు, రిమ్మలపూడి సత్యనారాయణ, మేడపాటి రవీంద్రరెడ్డి, పుట్టా వెంకన్నబాబు, జాస్తి వెంకటేశ్వరరావు, కొవ్వూరి చంటిరెడ్డి, వద్దాది కృష్ణం రాజు, సత్తి శ్రీనివాసరెడ్డి, పర్వతిన వీర్రాజు, గెడా శ్రీనివాసరావు, గాడితి ఎర్రబ్బు, ఈదిపల్లి మంగరాజు, అత్తిలి వెంకన్నబాబు, సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ముత్యాల పట్టాభి, నూని వీర్రాజు చౌదరి, వేగుళ్ళ రామకృష్ణ, వాసంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్‌కు ఉండిలో ఘనస్వాగతం



ఉండి (చైతన్యరథం): ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి శుక్రవారం పాములపర్రు వచ్చిన సందర్భంగా ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కేశవ శాంతకుమారి, టీడీపీ నాయకుడు తోట రాము, ఉండి నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కోమటి నరేంద్రబాబు మాట్లాడుతూ... పాములపర్రు గ్రామానికి మంచినీరు ఇచ్చి రుణం తీర్చుకున్న గొప్పవ్యక్తి రఘురామ అని కొనియాడారు. ఎంపీటీసీ యడవల్లి వెంకటేశ్వరరావు, నరేంద్రబాబు, కేశన యాదగిరి, వర్రే సముద్రమూర్తి, తదిత రులు మాట్లాడుతూ... గ్రామానికి 20 ఏళ్ల నుంచి వున్న మంచినీటి సమస్యను పరిష్కరించా రన్నారు. ఆరేడు, కోలమూరు, పాందువ్వ రోడ్, ఉండిలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. టీడీపీ మండల అధ్యక్షుడు కరిమెరక నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27న పోలవరానికి సీఎం

పోలవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 27న పోలవరం ప్రాజెక్టు సందర్శించనున్నట్లు జలవనరుల శాఖాధికారులకు శుక్రవారం సమాచారం అందింది. సీఎం పర్యటనకు సంబంధించి అధికారులు రెండ్రోజుల్లో రూట్ మ్యాప్ ఖరారు చేయనున్నట్లు తెలిసింది. ప్రాజెక్టు నిర్మాణ షెడ్యూల్ను పోలవరంలోనే ప్రకటిస్తానని ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించిన నేపథ్యంలో.. తదనుగుణంగా ఇంజినీరింగ్ అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. మరో వైపు పోలీసు అధికారులు ముందస్తు బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# స్వర్ణాంధ్ర సాధనకు దశ సూత్రాలు

◆ పేదరిక నిర్మూలనే ఎజెండాగా విజన్-2047ఆవిష్కరణ

◆ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రాష్ట్రంలోని సహజవనరులను వినియోగించుకుంటూ, రాష్ట్ర స్థితిగతులు పూర్తిగా మార్చేలా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 పేరుతో 10 సూత్రాల ప్రణాళికను టీడీపీ కూటమి ప్రభుత్వం సిద్ధం చేసిందని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి ప్రాంతానికీ ప్రయోజనం కలిగేలా.. సహజ వనరులను అభివృద్ధికి ఉపయోగించుకునేలా ఈ దశ సూత్రాలను రూపొందించారన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ఆవిష్కరించిన విజన్-2047లో.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన ప్రధాన ఎజెండాగా ఉన్నాయన్నారు. నైపుణ్యం గల మానవ వనరుల అభివృద్ధి, ప్రపంచస్థాయి ఉత్తమ రవాణా సదుపాయాలు, డీప్‌టెక్ పరిజ్ఞానానికి పెద్ద పీట వేశారని వివరించారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా శాసనసభలో చీఫ్ విప్ సహా విప్‌లుగా 16 మందిని, శాసన మండలిలో చీఫ్ విప్ సహా నలుగురిని విప్‌లుగా ప్రభుత్వం నియమించిన సంగతి విధితమే. రాష్ట్ర విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను శనివారం కూటమి నేతలు, అధికారులు కాకానీనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తంగిరాల సౌమ్యను ప్రభుత్వ విప్‌గా నియమించడం పట్ల దుస్సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నాపై పెట్టిన నమ్మకం మేరకు సమర్థంగా నిరూపించుకుని సేవలు అందిస్తానని తంగిరాల సౌమ్య అన్నారు. పార్టీకి, కూటమి పక్షాలకు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువస్తానని స్పష్టం చేశారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి : పెమ్మసాని

◆పత్తి రైతు సమస్యలపై స్పందించి వేగంగా పరిష్కరించాం

◆ఏ సమస్యలున్నా నా దృష్టికి తీసుకురండి

◆జడ్పీ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): 'పత్తి రైతుల సమస్యలు తెలుసుకోగానే మొట్టమొదటగా మేమే స్పందించాం. వేగవంతమైన నిర్ణయాలతో పత్తి కొనుగోలు, సీసీఐ కేంద్రాల ప్రారంభం తదితర నిర్ణయాలు జరిగాయి. ఇంకా ఏదైనా సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తాం.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక జెడ్పీ కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు రైతు సమస్యలు, గణాంకాలపై అధికారులను కొన్ని నివేదికలు అడిగారు. ఈ క్రాప్, పంట బీమా సౌకర్యం, కౌలు కార్డులు తదితర అంశాలపై జడ్పీ సమావేశంలో చర్చలు జరిగాయి. అనంతరం విలేకరులతో పెమ్మసాని మాట్లాడుతూ... వరి, పత్తి తదితర వ్యవసాయ సంబంధిత సమస్యలు, రైతాంగ సమస్యలపై సమావేశంలో చర్చలు జరిగాయి అన్నారు. ఆయా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా, రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ క్రిష్టియాన, బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, బాపట్ల జాయింట్ కలెక్టర్ ప్రాకర్ జైన్, ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, యేసు రత్నం, జడ్పీ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ స్పెషల్ డ్రైవ్లో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట పట్టణంలోని 34వార్డ్ బీసీ కాలనీలో జరిగిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కాలువలో పూడిక తీశారు. పట్టణంలో ప్రతిరోజు పలు వార్డులలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పల్నాడు ప్రజలందరి గౌరవ సూచికగానే చీఫ్ విప్ పదవి

◆ వినుకొండ బహిరంగ సభలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు, జూలకంటి, చదలవాడ



వినుకొండ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన అసెంబ్లీలో చీఫ్‌విప్ పదవిని పల్నాడు ప్రజలు అందరికీ దక్కిన గౌరవంగానే భావిసానని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. ఈ పదవి రావడానికి అవకాశం ఇస్తూ 3వసారి భారీ అధిక్యంతో గెలిపించిన వినుకొండ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని, జన్మంతా కష్టపడ్డా వారి రుణం తీర్చుకోలేనన్నారు. చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తానని, కష్టపడి పనిచేసి చీఫ్ విప్ పదవితో పాటు ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేస్తామని పేర్కొన్నారు. చీఫ్ విప్ హోదాలో మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే జీవీకి శనివారం పండగ వాతావరణంలో సంబరాల స్వాగతం లభించింది. శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి వినుకొండ శివయ్య స్తూపం సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ముఖ్యనాయకులు స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు. వినుకొండ శివయ్య స్తూపం సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. మొదట మాట్లాడిన చీఫ్ విప్ జీవీ తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలకు, వినుకొండ, పల్నాడు ప్రజలందరినీ గౌరవిస్తూ చీఫ్ విప్ పదవిచ్చిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు జిల్లాకు పదేళ్ల పాటు పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని, ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడులో అన్ని స్థానాలు గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకపై చంద్రబాబు బాటలో స్వర్ణాంధ్రప్రదేశ్-2047ను సాధించడమే తమందరి లక్ష్యమని తెలిపారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలమంతా సమష్టిగా కష్టపడతామని, కొండంత అండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, వినుకొండ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షితమ మంచినీళ్లు ఇచ్చి ప్రజల రుణం తీర్చుకుంటామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గోదావరి-పెన్నా అనుసంధానం తప్పనిసరిగా సాధ్యపడుతుందన్నారు. గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వలో కలుపుతామని, సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడే గోదావరి జలాలతో 2 పంటలు పండించుకుంటామని, రానున్న 3-4 సంవత్సరాల్లోనే ఇది జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జీవీ ఆంజనేయులును చీఫ్ విప్‌గా నియామకం అభినందించదగిన విషయమన్నారు. ప్రజలకు పనిచేస్తేనే, ప్రజలు ఆశీర్వదిస్తేనే ఇవన్నీ వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. హామీల అమలు విషయంలో ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలే అయిన విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

# క్రీడల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

◆ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యలవర్తి శ్రీనివాస్... అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్లరాము



గుడివాడ (చైతన్యరథం): క్రీడల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఏపీ సిడబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. శనివారం జరిగిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల్లో వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ అర్డీవో బాలసుబ్రమణ్యం అధికారికంగా ప్రకటించారు. నియామక పత్రాలు అందజేసిన ఎలక్షన్ ఆఫీసర్.. అనంతరం కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ఆవిర్భవించిన ఎన్టీఆర్ స్టేడియానికి పూర్వ వైభవం తీసుకురావడంలో మనందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్టేడియం కమిటీకు ...ఏకగ్రీవంగా ఎన్నికైన యలవర్తి ప్యానల్ కమిటీ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో స్టేడియం అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సిడబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా యువ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఎందరో మహానుభావులు పనిచేశారన్నారు. రాబోవు రోజుల్లో ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడలను ప్రోత్సహించేలా విరివిగా క్రీడా పోటీలను నిర్వహించాలని కమిటీ సభ్యులకు రావి సూచించారు.

# సోషల్ మీడియా ఉన్మాదులను కట్టడి చేస్తాం : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): సోషల్ మీడియాను వేదికగా చేసుకొని, అసభ్యకరమైన పదజాలం, అసత్య ఆరోపణలతో చెలరేగిపోయే సోషల్ మీడియా ఉన్మాదులని చట్టపరముగా కట్టడి చేస్తామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి హెచ్చరించారు. ఆదివారం ఎమ్మెల్యే గళ్లా మాధవి ఒక పత్రిక ప్రకటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... పురాణాల్లో రాక్షసుల మాదిరిగా సోషల్ మీడియాలో కూడా ఉన్మాదులు ఉన్నారని అటువంటి వారు మహిళల పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల అనాగరిక భాషలో చెలరేగిపోయే వారికి తమ కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు చాలా బాగా జరిగాయని నగరంలో కుక్కల బెడద,టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు మరియు ఖాళీ స్థలాల వలన జరుగుతన్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. గత ప్రభుత్వ హయంలో అసెంబ్లీ సమావేశాలు చూసినప్పుడు చాలా బాధ, ఆవేదన గత మంత్రులు, ఎమ్మెల్యేల భాషా అత్యంత జుగుప్సాకరంగా ఉండేదని, అందుకే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు దానిని కౌరవ సభగా అభివర్ణించారని, కాని నేడు అసెంబ్లీ సమావేశాలు చాలా హుందాగా నడుస్తున్నాయని, సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్ళటానికి తన లాంటి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన వారికి అవకాసం దొరుకుతుందని హర్షం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అతని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకపోతే పదవులకు రాజీనామా చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీకి రాని వారికి ఆ పదవులు ఎందుకని ఎమ్మెల్యే గళ్లా మాధవి ప్రశ్నించారు.

# క్రీడాంధ్రప్రదేశ్ సాధనే సీఎం లక్ష్యం

## ప్రోత్సాహకాలపై ప్రత్యేక దృష్టి - క్రీడాప్రోత్సాహకాలు మారకూడదు - శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

రేణిగుంట చైతన్యరథం: రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. రేణిగుంటలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-19 జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. తొలుత స్థానిక నాయకులు, విద్యాశాఖాధికారులతో కలిసి ఆయన జ్యోతిప్రజల్వన చేసి క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు రాణించాలనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సంకల్పమన్నారు. ప్రభుత్వాలు మారినా క్రీడాప్రోత్సాహకాలు మారకూడదని, దానివల్ల క్రీడాకారులు వెనకబడిపోతారని దిశానిర్దేశం చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగంలో చేసిన ఘోర తప్పిదాలను సరిచేసుకుంటూ ఏపీ క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు శాప్ కృషి చేస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.12.70 కోట్ల క్రీడాప్రోత్సాహకాలను విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు.



### అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీ

దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, అనేక అధ్యయనాల అనంతరం ఏపీ కేబినెట్‌లో స్పోర్ట్స్ పాలసీని సీఎం ఆమోదించారని వివరించారు. క్రీడారంగంలో ముందంజలో ఉన్న హర్యానా, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాలను సైతం తలదన్నేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఇటీవల ఏపీకి విచ్చేసిన కేంద్ర క్రీడాశాఖ సహాయమంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే కూడా ఏపీ స్పోర్ట్స్ పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయస్థాయి పోటీల్లో రాణించేలా క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. ఉద్యోగ కల్పనలో స్పోర్ట్స్ కోటా 2శాతం నుంచి 3శాతానికి పెంపు, నేషనల్స్‌లో మెడల్స్ గెలిచిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంటు, కోచ్‌లుగా వారికి 50శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.

### క్రీడలపై మంత్రి లోకేశ్ దృష్టి

దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ అని, స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులను క్రీడలపై మొగ్గు చూపేలా ప్రతీ స్కూల్‌కు ఆటస్థలం ఉండాలని జీవో జారీ చేశారని అన్నారు. లోకేశ్ ఆదేశాలతో ఇప్పటికే నాణ్యమైన క్రీడాసామగ్రిని క్రీడాకారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ, విద్యాశాఖ, పర్యాటకశాఖల సంయుక్త సహకారంతో ఏపీలో క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, క్రీడా ప్రోత్సాహకాలను అందించే విషయంలో వెనకాడేది లేదని స్పష్టం చేశారు. తిరుపతిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, పెండింగ్‌లో ఉన్న క్రీడావికాస కేంద్రాలు, మల్టీపర్పస్ స్టేడియంల పనులను వేగవంతం చేసి త్వరలోనే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, దానిని సద్వినియోగం చేసుకుని పతకాలు సాధించాల్సిన బాధ్యత క్రీడాకారులపై ఉందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముందు శాప్ ఛైర్మన్‌ను స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ల నిర్వాహకులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సయ్యద్‌సాహెబ్, డీఐఈఓ విశ్వనాథ్, డీవైఈఓ బాలాజీ, హెచ్‌ఎం విష్ణువర్ధన్, ప్రతాప్‌రెడ్డి, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు



## సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే దామచర్ల భేటీ

ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో దామచర్ల జనార్దన్‌రావు చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం అసెంబ్లీ ఆవరణలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబుతో వారిద్దరు సమావేశమయ్యారు. నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు గురించి ప్రధానంగా చర్చించారు.

## సీఎం సహాయ నిధితో బాధితులకు భరోసా

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన ఐదుగురు బాధితులకు 5 లక్షల రూపాయల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలతో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సహచరులతో వారి ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. 18వ డివిజన్, హరనాదపురానికి చెందిన షేక్ హమీదా,17వ డివిజన్, వద్దిపాలెంకు చెందిన ఉప్పు చంద్రశేఖర్, 25వ డివిజన్, బీజేపీ కాలనీ, బుజబుజ నెల్లూరుకు చెందిన జనార్ధన భారతీబాయి, 30వ డివిజన్, వైఎస్సార్‌నగర్‌కు చెందిన బొమ్మాళి సుమలత, ఆమంచర్ల పంచాయతీ అప్పయ్యకండ్రిగ గ్రామానికి చెందిన పూనూరు మస్తానయ్య ఇళ్ల వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. బాధితకుల ఇంటికి వచ్చి చెక్కులను అందించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## టీడీపీలో కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత



అన్నమయ్య, చైతన్యరథం: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వినూత్న తరహాలో జరుగుతోంది. శనివారం మండల టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమాచార మాధ్యమాలను వినియోగించుకుని సభ్యత్వం గురించి వివరించి అవగాహన కలిగించారు. సందర్భంగా టీడీపీ మండల నాయకులు మాట్లాడుతూ భారీ స్పందన వస్తోందని చెప్పారు. సభ్యత్వ నమోదు విషయంలో రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మి ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలతో సమన్వయం చేసుకొని 20 వేల పై చిలుకు సభ్యత్వాలు వేగవంతంగా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదులో రాయచోటి నియోజక వర్గం రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలో ఇప్పటికే ఉందన్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి కూడా అధిష్ఠానములో మంచి గౌరవం దక్కేలా కృషి చేస్తామన్నారు. వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రెండు లక్షలు గా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని ఇప్పుడు ఐదు లక్షలకు పెంచారన్నారు అలాగే టీడీపీ సభ్యత్వం కార్డు ఉన్న వ్యక్తి విధివశాత్తు మరణిస్తే అదే రోజు అంత్యక్రియలకు 10 వేల రూపాయలు అందజేస్తారని తెలిపారు.

## సభ్యత్వ నమోదులో డాక్టర్ ఆకుపాటి ముందంజ



పామూరు (చైతన్యరథం): కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు పట్టణంలో, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, రెండవ ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ సభ్యత్వ నమోదులో దూసుకుపోతున్నారు. శనివారం అంకాలమ్మ వీధిలోని మత్స్యకార సోదరులకుటీడీపీ సభ్యత్వ నమోదు ఇప్పించారు.

ఈ సందర్భంగా మత్స్యకార సోదరులతో మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి భరోసా లభిస్తుందని, దురదృష్టవ శాత్తు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇంటి పెద్ద కు 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ లభిస్తుందని అక పాటి వివరించారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్ మత్స్యకార సోదరులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది పేర్కొన్న ఫోన్‌నెంబర్‌కు వాట్స్‌యాప్, లేదా ఈ-మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
**crnews.tdp@gmail.com**

# మహా'యుక్తి'తో ఘనవిజయం

పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. ఆరు నెలలు తిరగక ముందే అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి తిరుగులేని విజయం సాధించింది. విజయమే పరమావధిగా 'మహాయుతి' ప్రదర్శించిన శక్తి 'యుక్తు'లు కూటమికి ఘనవిజయాన్ని కట్టబెట్టాయి. ముఖ్యంగా మహిళలు, ఓబీసీలు, రైతుల అండతో అధికారాన్ని నిలుపుకోవటమే కాకుండా భారీ మెజారిటీతో మరోసారి అధికారంలోకి వచ్చింది. 2019 నుంచి ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమీకరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. బీజేపీ, శివసేన షిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి.

## మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకున్న మహాయుతి



### పనిచేసిన ఓబీసీ సమీకరణ

ఈ ఎన్నికలను అత్యధికంగా ప్రభావితం చేసిన అంశం ఓబీసీ సమీకరణ. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన బీజేపీ తన వ్యూహానికి పదును పెట్టింది. ఓబీసీ రిజర్వేషన్లు పొందుతున్న బీసీ కులాలను బీజేపీ ఏకతాటి పైకి తీసుకొచ్చింది. ముఖ్యంగా మాలి, ధంగర్, వంజరి వర్గాలు బీజేపీకి అండగా నిలిచాయి. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుందని చాలా కులాల్లో ఉన్న భయాన్ని బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకుంది. మరోవైపు మహావికాస్ అఘాడీ.. మాత్రం పూర్తిగా మరాఠా రిజర్వేషన్ల అంశంపైనే ఆధారపడింది. అధికారంలోకి వస్తే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ ఆ వర్గం కూడా పూర్తిగా అఘాడీకి మద్దతుగా నిలవలేదు. మరాఠా వర్గానికి ఏక్‌నాథ్ షిండే మహాయుతి కూటమి తరఫున ముఖ్యమంత్రిగా ఉన్నారు. 'మహాయుతి' ముఖ్య నేతగా పేరొందారు. దాంతో మహావికాస్ అఘాడీ ఆశించిన స్థాయిలో పెద్ద ఎత్తున మరాఠా ఓట్ల సమీకరణ జరగలేదు.

### చతికిలపడ్డ కాంగ్రెస్

ఈసారి ప్రధాన పార్టీలైన బీజేపీ- కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో కాంగ్రెస్ ఆధిక్యత సాధించిన సందర్భాలు అతి తక్కువ. మహారాష్ట్రలోనూ అదే పునరావృతమయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 44 సీట్లను గెలుచుకున్న కాంగ్రెస్ 16 సీట్లకు పరిమితం కావటం గమనార్హం. ఆ మేరకు బీజేపీ సీట్ల సంఖ్యలో భారీ పెరుగుదల కనిపించింది. 11 జిల్లాలున్న విదర్భ ప్రాంతంలో మహాయుతి కూటమి గణనీయంగా సీట్లు దక్కించుకుంది. ఇక్కడ మొత్తం 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ బీజేపీ అధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కానీ, 2019లో కొంత మెజార్టీ తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ బీజేపీ తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాడీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం మొదలయ్యాక, ఎన్నికలు దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. వ్యవసాయాధారితమైన ఈ ప్రాంతంలో పత్తి, సోయాబీన్ ప్రధాన పంటలు. ఇక్కడి వారిని ఆకట్టుకొనేందుకు కాంగ్రెస్ చేసిన ప్రచారం ఫలించలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ప్రభావం చూపించలేదు. విదర్భ ప్రాంతంలోని నాగ్‌పూర్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉంది. ఆ సంస్థ ప్రభావం ఆ చుట్టుపక్కల ప్రాంతాలపై బలంగా పనిచేసింది.

### ఆదరించిన మహిళలు

షిండే సర్కార్ ప్రవేశ పెట్టిన 'లడ్కీ బెహన్ పథకం' మహిళా ఓటర్లపై బాగా ప్రభావం చూపించింది. ఈ పథకం కింద మహిళల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.1,500 వేయడంతో లబ్దిదారులు 'మహాయుతి' వైపు నిలిచారు. గెలిస్తే ఆ మొత్తాన్ని రూ.2100 చేస్తామని మహాయుతి కూటమి హామీ ఇచ్చింది. పోటీగా రూ.3,000 ఇస్తామని కాంగ్రెస్ పేర్కొంది. దీనిని విశ్వసించని మహిళా ఓటర్లు బీజేపీ కూటమికే పట్టం కట్టారు. ఈ పథకం వల్ల అత్యధిక ప్రయోజనం పొందిన పుణె, థానే, నాసిక్, నాగర్, షోలాపూర్ జిల్లాల్లో మహిళల ఓటింగ్ పోటెత్తడం మహాయుతి కూటమికి బాగా కలిసొచ్చింది.

రైతులకు ఇప్పటికే కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఇస్తున్న రూ.12,000లని రూ.15,000కు పెంచుతామని మహాయుతి కూటమి హామీ ఇచ్చింది. రైతుల పంటలకు ఎంఎస్‌పీకి అదనంగా 30 శాతం వరకు గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకోవటంతో పాటు, నదుల మళ్లింపు చేపట్టి పొలాలకు నీరు అందిస్తామని ప్రకటించింది. ఇవన్నీ అన్నదాతలను ప్రభావితం చేశాయి. అంతే కాకుండా ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ఎత్తేయడం కూడా ప్రభావం చూపించింది. ఉల్లిపై ఆంక్షలు విధించడంపై రైతుల్లో నెలకొన్న ఆగ్రహం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కూటమిపై ప్రభావం చూపించింది. ముఖ్యంగా నాసిక్ ప్రాంతంలో ఉల్లి రైతుల ఆగ్రహం వల్లనే ఫలితాలు భిన్నంగా వచ్చినట్లు ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే స్వయంగా వ్యాఖ్యానించారు కూడా. ఈ నేపథ్యంలో కేంద్రం.. ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించడం గమనార్హం. ఇది కూడా కొంతమేర ప్రభావం చూపించింది.

### ఓట్ల బదలాయింపు సజావుగా

మహాయుతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి. కాంగ్రెస్ నిర్ణయాలకు ఢిల్లీ అనుమతులుండాలంటూ శివసేన నేత సంజయ్ రౌత్ విమర్శించడం, దీనికి పీసీసీ అధ్యక్షుడు నానా పటోలే ప్రతి విమర్శలు అఘాడీ కూటమికి నష్టం చేశాయి.

# సోరేన్‌కే జార్ఖండ్ పగ్గాలు

## జేఎంఎం కూటమి ప్రభంజనం

### ఆనవాయితీని తిరగరాసి వరుసగా రెండోసారి అధికారంలోకి



జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎలాగైనా జేఎంఎం-కాంగ్రెస్ కూటమిపై విజయం సాధించాలనే బీజేపీ ఆశలు ఫలించలేదు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం సారథ్యంలోని 'ఇండియా' కూటమికి సంపూర్ణ ఆధిక్యం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ జేఎంఎం చీఫ్ హేమంత్ సోరెన్ వరుసగా రెండోసారి ఝార్ఖండ్ సీఎంగా పగ్గాలు చేపటనున్నారు. 'బంటీ ఔర్ బబ్లీ'గా పేరొందిన హేమంత్ – కల్పన జోడీ సూపర్ హిట్ కొట్టింది. బర్హైత్‌లో సీఎం హేమంత్ సోరెన్, గండేలో సీఎం భార్య కల్పనా సోరెన్ గెలుపొందారు. రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి రాజకీయ అస్థిరతకు కేరాఫ్‌గా నిలిచిన జార్ఖండ్‌లో.. జేఎంఎం-కాంగ్రెస్ కూటమి మరోసారి స్పష్టమైన మెజార్టీ సాధించి సుస్థిర పాలన దిశగా అడుగులు వేసేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు, జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి ఐదేళ్లకూ ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయానికి హేమంత్ తెరదించారు.గిరిజనుల ఉనికి, చొరబాట్లు, లవ్ జీహాద్ వంటి కీలకాంశాలతో బీజేపీ మునుపెన్నడూ లేనంత విస్తృత ప్రచారం సాగించినా 'ఇండియా' కూటమి సమర్థవంతంగా ఆ ప్రచారాన్ని తిప్పికొట్టినట్టు ఫలితాలు వెల్లడిస్తున్నాయి.

రాష్ట్రంలోని మొత్తం 81 స్థానాలకు జేఎంఎం కూటమి 56 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నేతృత్వంలోని కూటమి 24 స్థానాల్లో గెలుపొందింది. ఇతరులు ఒ స్థానంలో గెలిచారు. రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.

ఇండియా కూటమిలో జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ఉండగా.. ఎన్డీయేలో బీజేపీ, ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఉన్నాయి.

అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు జార్ఖండ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మైనింగ్ కేటాయింపులకు సంబంధించిన మనీల్యాండరింగ్ ఆరోపణలతో సీఎం హేమంత్ సోరెన్ అరెస్టయి జైలుకు వెళ్లడం సంచలనం రేపింది. ఎన్నికల్లో ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించిన బీజేపీ.. హేమంత్ ప్రభుత్వం అవినీతిమయమైందని, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మద్దతిస్తోందని ఆరోపించింది. గిరిజనులకు చెందాల్సిన వనరులను చొరబాటుదారులు దోచుకుంటున్నారని ప్రచారం చేసింది. అయితే ఓటర్లపై ఈ ప్రచారం పెద్దగా ప్రభావం చూపించలేదు. సంక్షేమ పథకాలు, ఆదివాసీ సెంటిమెంటును నమ్ముకున్న సోరెన్ అనుకూల ఫలితాలు సాధించారు. హేమంత్ అరెస్టును రాజకీయ ప్రేరేపిత చర్యగా ఆరోపించిన జేఎంఎం.. ఆదివాసీల్లో సెంటిమెంట్‌ను రగిల్చి సఫలమైంది. 'ముఖ్యమంత్రి మైయా సమ్మాన్ యోజన' పేరుతో మహిళలకు నెలకు రూ.1,000 ఇస్తున్న పథకాన్ని ప్రధాన ప్రచారాస్త్రంగా చేసుకుని.. ఈ మొత్తాన్ని రూ.2,500లకు పెంచుతామని ఇచ్చిన హామీ కూడా బాగానే ప్రభావం చూపించింది.

# వయనాడ్‌లో ప్రియాంకకు భారీ మెజారిటీ

కేరళ రాష్ట్రం వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉపఎన్నికల ఫలితాల్లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా భారీ మెజార్టీతో గెలుపొందారు. వయనాడ్‌లో రాహుల్‌గాంధీ రికార్డును బ్రేక్ చేసి 4,08,036 ఓట్ల మెజార్టీతో ప్రియాంకగాంధీ ఘనవిజయం సాధించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీకి 3 లక్షల 64 వేల ఓట్ల మెజారిటీ రాగా, తొలి ఎన్నికతోనే ప్రియాంకగాంధీ రికార్డ్ మెజారిటీ సాధించారు. ఇప్పటివరకూ ప్రియాంక గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనలేదు. తల్లి సోనియా గాంధీతో కలిసి సోదరుడు రాహుల్ గాంధీకి వెన్నుదన్నుగా నిలిచారు. అలాగే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఇప్పటివరకూ బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ఈ ఏడాది మేలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో వయనాడ్(కేరళ), అమేథీ(ఉత్తర్ ప్రదేశ్) రెండు స్థానాల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గెలుపొందారు. ఆయన అమేథీ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోవాలని నిర్ణయించుకోవటంతో వయనాడ్‌కు ఉప ఎన్నిక జరిగింది. వయనాడ్ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంది. దాన్ని నిలబెట్టుకునేందుకు ఆ స్థానం నుంచి రాహుల్ గాంధీ సోదరి ప్రియాంకా గాంధీని పోటీకి దింపాలని పార్టీ పెద్దలు నిర్ణయించారు. ఇప్పటివరకూ ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనని ప్రియాంక ఈ తొలుత తటపటాయించినా.. తర్వాత తల్లి, సోదరుడి అభీష్టం మేరకు ఒప్పుకోక తప్పలేదు. దీంతో తాజాగా జరిగిన ఉపఎన్నికల్లో ఆమె పోటీ చేసి ఘన విజయం సాధించారు.

# ఉప ఎన్నికల్లోనూ ఎన్డీఏ జోరు

మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు సహా 15 రాష్ట్రాల్లో 46అసెంబ్లీ స్థానాలు, రెండు లోకసభ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. వీటి ఫలితాలు శనివారం వెలువడ్డాయి. మహారాష్ట్రలో మహాయుతి, ఝార్ఖండ్‌లో జేఎంఎం- కాంగ్రెస్‌తో కూడిన విపక్ష కూటమి ఘన విజయం సాధించాయి.

అనేక రాష్ట్రాల ఉప ఎన్నికల్లోనూ ఎన్డీఏ హవా కొనసాగింది. అసోం, బీహార్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్‌ల్లో మెజార్టీ స్థానాలు ఎన్డీయే గెలుచుకోగా.. పశ్చిమ బెంగాల్ లో మాత్రం ఉప ఎన్నికలు జరిగిన ఆరు అసెంబ్లీ స్థానాలను అధికార టీఎంసీ కైవసం చేసుకుంది.

అస్సాంలో ఐదు స్థానాలకు ఐదింటినీ ఎన్డీయే కైవసం చేసుకుంది.

బీహార్‌లో నాలుగు స్థానాలను ఎన్డీయే గెలుచుకుంది. రెండు స్థానాల్లో భాజపా అభ్యర్థులు, హిందుస్థానీ అవామ్ మోర్చా, జేడీయూలు ఒక్కోచోట విజయం సాదించాయి.

ఛత్తీస్‌గఢ్ లో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరిగ్గా.. అందులో బీజేపీ అభ్యర్థి సుశీల్ కుమార్ సోనీ విజయం సాధించారు.

గుజరాత్‌లో వావ్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరిగింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థి కాకుర్ స్వరూపే సర్దార్జీ గెలుపొందారు.

కర్ణాటకలో మూడు స్థానాలకు గాను మూడింటినీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న చెన్నపట్నలో జేడీఎస్ నేత కుమారస్వామి తనయుడు నిఖిల్ పోటీ చేసి ఓడిపోయాడు.

కేరళలో రెండు స్థానాలకు ఎన్నిక జరిగింది. పాలక్కాడ్‌లో కాంగ్రెస్, చెలక్కరలో సీపీఎం అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడి వయనాడ్ లోక్‌సభ నుంచి కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ 4లక్షలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు.

మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగ్గా.. విజయ్‌పూర్‌లో కాంగ్రెస్ విజయం సాదించగా, బుధినీలో బీజేపీ అభ్యర్థి గెలుపొందారు.

మేఘాలయాలో ఒక స్థానానికి పోలింగ్ జరిగింది. ఇక్కడ నేషనల్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు.

పంజాబ్‌లో నాలుగు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలో మూడు చోట్ల ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), కాంగ్రెస్ ఒకచోట గెలుపొందాయి.

రాజస్థాన్‌లో ఏడు స్థానాలకు గాను ఐదు చోట్ల బీజేపీ విజయం సాధించింది. దౌసాలో కాంగ్రెస్ అభ్యర్థి, చౌరాసీలో భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.

సిక్కింలో రెండు స్థానాల్లో సిక్కిం క్రాంతికారీ మోర్చా గెలుపొందింది.

ఉత్తర్ ప్రదేశ్ మొత్తం తొమ్మిది స్థానాలకు ఉపఎన్నిక జరిగింది. బీజేపీ ఆరు స్థానాల్లో విజయం సాధించగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) రెండు, ఆర్ఎల్డీ ఒక చోట విజయం సాధించాయి.

ఉత్తరాఖండ్‌లో ఒక అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో బీజేపీ గెలుపొందింది.

ఉప ఎన్నికలు జరిగిన రెండు లోక్‌సభ స్థానాలు నాందేడ్, వయనాడ్‌ల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు.